ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కై విజయవాడ జరుగు

# ధర్నా పోస్టర్ విడుదల.

## ఆర్ఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఆకుమల్ల శ్రీధర్ నాయుడు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 18:**పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కు విజయవాడ ధర్నా చౌక్ లో జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో విజయవాడ కేంద్రంలో వాల్ పోస్టర్లు ను ఆర్ఎస్ యు నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యురాష్ట్ర అధ్యక్షులు ఆకుమల్ల శ్రీధర్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 7400 కోట్లు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని. ఈనెల 19 తేదీన విజయవాడ కేంద్రం లో ధర్నా చౌక్ లో కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ తెలుపునిచ్చిందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోలేక అనేక ఇబ్బందులు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాకేం సంబంధం లేదనే విధంగా ఉండడం చాలా బాధాకరమన్నారు. వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని పిలుపునిచ్చిన చలో విజయవాడకు విద్యార్థులు. భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామిరెడ్డి. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ నాయుడు. కిరణ్. సందీప్. తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక విద్య బలోపేతంకు కృషి.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 18:**




భారతదేశంలో ఆధునిక సాంకేతిక విద్య బలోపేతంకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్లమెంటరీ విద్యాశాఖ సలహా కమిటీ మెంబెర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ లో పార్లమెంట్ విద్యాశాఖకు అనుబంధంగా ఏర్పాటైన సలహా సంఘం 3వ సమావేశంలో “విద్యాబోధన%-%అభ్యాసంలో కృత్రిమ మేధస్సు వినియోగం” అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని ఆధునిక సాంకేతికతతో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, భవిష్యత్ తరాల కోసం నాణ్యమైన, సమగ్రమైన విద్యను అందించే దిశగా కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.

# మున్సిపాలిటీలో రెవెన్యూ విభాగానికి బలం.

## విక్రమ్, శభరిష్‌కు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల బాధ్యతలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 18:**
మున్సిపల్ రెవెన్యూ విభాగాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. విక్రమ్, శభరిష్‌లను మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా నియమిస్తూ మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న గురువారం ఆదేశాలు జారీ చేశారు. గతంలో రెవెన్యూ విభాగంలో అనుభవం కలిగిన అధికారులుగా విక్రమ్, శభరిష్‌లు సేవలందించారని, వారి అనుభవం దృష్ట్యా ఈ నియామకాలు చేపట్టినట్లు మున్సిపల్ వర్గాలు తెలిపాయి. పన్నుల వసూళ్లు, బకాయిల వసూలు, మున్సిపల్ ఆదాయ వృద్ధి వంటి అంశాల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు కీలక పాత్ర పోషించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలతో మున్సిపల్ రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, ప్రజలకు వేగవంతమైన సేవలు అందే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# మహిళల భద్రతే శక్తి యాప్ లక్ష్యం.

## నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు.



**ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 18:**
మహిళల భద్రతే శక్తి యాప్ ముఖ్య లక్ష్యం అని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు డీఎన్ ప్రసాద్, మహమ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని కస్తూరిబా హైస్కూల్ విద్యార్థినులకు శక్తి యాప్, సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, చైన్ స్నాచింగ్, 7993485111, 1098, 112,1930, గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్క విద్యార్థిని కచ్చితంగా శక్తి యాప్‌ను తమ తల్లిదండ్రుల ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని ఆపద సమయాలలో పోలీసుల సహాయాన్ని పొందాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నంద్యాలపట్టణం లో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్.

**వారి వద్ద నుండి 2.5 కే జి ల గంజాయిని,మారుతి షిఫ్ట్ డిజైర్ కారును, రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం.**

**నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి నంద్యాల . జావళి ఆల్ఫోన్స్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ డిసెంబర్ 17:**
నంద్యాల టౌన్ “వై” జంక్షన్ కు సమీపములో ప్రథమ నంది దేవాలయం ఆర్చ్ వద్ద (ఏ1) షేక్ మునీర్ బాషా 34 సం. తండ్రి హుస్సేన్ బాషా R/o పీర్ల చావిడి వద్ద బసాపురం గ్రామము గాజులపల్లి మండలం నంద్యాల జిల్లా అను అతను అరకు కు చెందిన వ్యక్తి దగ్గర నుండి గంజాయిని కొనుక్కొని తన షిఫ్ట్ డిజైర్ కారులో నంద్యాల కు తీసుకొని వచ్చి తనకు వరుసకు తమ్ముడైన (ఏ2) షేక్ మహబూబ్ బాషా 25 సం. తండ్రి వలి బాష R/o పీర్ల చావిడి వద్ద బసాపురం గ్రామము గాజులపల్లి మండలం నంద్యాల జిల్లా అనునతనికి గంజాయిని ఇస్తూఉండగా రాబడిన ఖచ్చితమైన సమాచారము మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం.జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల 3 టౌన్ ఇన్స్పెక్టర్ గారైన ఈ కంబగిరి రాముడు మరియు అతని సిబ్బంది, డిప్యూటీ తహశీల్దార్ గారైన ప్రసాద్ మరియు ఎక్సైజ్ ఎస్సై వరప్రసాద్ మరియు పంచాయతీదారులతో పాటు అక్కడికి వెళ్ళి సదరు ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదముగా గుర్తించి వారిని తనిఖీ చేయగా వారు గంజాయిని అక్రమముగా కలిగి ఉండినారని, గంజాయిని అక్రమముగా రవాణా చేయడము గాని అక్రమముగా కలిగి ఉండడము గాని గంజాయిని అమ్మడము నేరమని తెలిపి వారిని అరెస్టు చేసి సదరు ముద్దాయిల వద్ద నుండి సుమారు 2.5 ల గంజాయిని, మారుతి షిఫ్ట్ డిజైర్ కారును (AP-40-BR 7759) మరియు రెండు మొబైల్ ఫోన్లను సీజ్ చేసి వారి పైన క్రైమ్ నంబర్ 173/2025 U/s 20(b)(ii)(B) of NDPS Act మేరకు నంద్యాల 3 వ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసును నమోదు చేయడమైనది.

# నంద్యాలలో కల్వరి గ్రాండ్ క్రిస్మస్

# వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 18:**
నంద్యాల పట్టణంలోని ఎస్పీజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన “కల్వరి గ్రాండ్ క్రిస్మస్” వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కల్వరి టెంపుల్ వ్యవస్థాపకులు డాక్టర్ పి. సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా శాంతిని, ప్రేమను చాటిచెప్పిన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ముందుగా క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆధ్యాత్మిక మార్గంలో లక్షలాది మందికి మార్గదర్శనం చేస్తున్న డాక్టర్ పి. సతీష్ కుమార్ సేవలను ఆయన కొనియాడారు. ఇలాంటి వేడుకలు ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కల్వరి టెంపుల్ ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్ కృపాకర్, బుగ్గరాముడు , జోసఫ్, భాస్కర్, జార్జ్,శరత్ మరియు భారీ సంఖ్యలో ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# లైఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా

# ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 18:** సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి గత కొన్నేళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మన భారత దేశ స్వతంత్ర్య సమరయోధుల మరియు శాస్త్రవేత్తల, సంఘసంస్కర్తల జయంతులు , వర్ధంతుల గురించి నియోజకవర్గంలోని స్కూల్స్ విద్యార్థులకు, ప్రజలకు తెలియజేస్తూ విద్యార్థుల్లో వారి యొక్క స్ఫూర్తిని నింపుతూ ప్రజలను విద్యార్థులను చైతన్య పరుస్తూ విద్యార్థులకు అరోగ్యం పై అవగాహణ కల్పిస్తూ సమాజంలో తమ వంతు సామాజిక భాద్యతగా చేస్తున్న సేవలకు మరియు ముఖ్యంగా నేను 2020 లో మార్చి చివరి వారం నుండి కరోనా వైరస్ (కోవిడ్ 19) పై అవగాహణ కల్పిస్తూ ముందు జాగ్రత్త కరపత్రాలను డోన్ మున్సిపల్ కమీషనర్, జిల్లా డి యం హెచ్ ఒ ,డోన్ ఆరోగ్య విస్తరణ అధికారి విడుదల చేసిన కరోనా వైరస్ ముందు జాగ్రత్తల (కోవిడ్ 19) కరపత్రాలను లాక్ డౌన్ ఎత్తివేసె వరకు పంపిణీ చేస్తూ కరోనా పై అవగాహణ కల్పించినందుకు గాను అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను బేతంచెర్ల లైఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ వార్షికోత్సవం సందర్భంగా లైఫ్ సంస్థ నిర్వాహకులు బేతంచెర్ల అమ్మవారిశాల నందు గురువారం 18-12-2025న సమాజ సేవకులకు ఉత్తమ సేవా పురస్కారాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ డిఎస్పి యస్. మహబూబ్ బాషా, డోన్ డిఎస్పి శ్రీనివాసులు గార్ల చేతుల మీద ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ సేవా పురస్కారం పొందటం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈ పురస్కారం పొందడం మరింత బాధ్యతను పెంచిందని ప్రజలకు సేవచేయడం తమ వంతు బాధ్యతగా నిర్వహిస్తామని తెలిపారు. స్వాతంత్రసమరయోధులు, శాస్త్రవేత్తలు, సంఘసంస్కర్తలు చేసిన సేవలే ఈనాడు మనం ఇంత సంతోషంగా, స్వేచ్ఛగా జీవిస్తున్నాం. కావున వారిని స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత వహించి సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.లైఫ్ స్వచ్ఛద సేవా సంస్థ అధ్యక్షులు బ్లైడ్ రవి, ఇ సి నాగ సురేంద్ర, గౌరవ అధ్యక్షులు గోపాలు, హుస్సేన్ రెడ్డి , లైఫ్ యువ నేత్ర సంస్థ అధ్యక్షులకు, సభ్యులకు సామాజిక కార్యకర్త పి మహమ్మద్ రఫి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి.

## మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 18:**
రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా నూతన విధానాలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి సూచించారు. గురువారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని రైతుసేవ కేంద్రంలో వ్యవసాయ శాఖ,వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ...వరి పంటలో సూడోమోనాస్ అనే జీవ సిలింద్రనాసినిని ముందు జాగ్రత్తగా పిచికారి చేయుట ద్వారా అగ్గి తెగులు రాకుండా నివారించుకోవచ్చు అని, వాడేటప్పుడు వేరే రసాయనాలతో కలిపి వాడరాదన్నారు. రైతులు వరి గట్ల పైన కందులు , నువ్వులు లాంటివి వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని,గట్లపైన బంతి మొక్కలను నాటుట ద్వారా మిత్ర పురుగులు ఆకర్షించడానికి దోహదపడతాయని తెలిపారు.వరి నారు కొనలు తుంచి నాటుటద్వారా కాండం తోలుచు పురుగు గుడ్లను నివారించవచ్చు అన్నారు.నేలలో కార్బన్ శాతం రోజురోజుకు తగ్గిపోతుందని, భవిష్యత్తులో భూసారం తగ్గిపోతుందని రైతులు భూమిలో కర్బన శాతాన్ని పెంచుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. సేంద్రియ ఎరువులు జీవన ఎరువులు పచ్చిరొట్ట ఎరువులు విరివిగా వాడాలన్నారు.రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని, తద్వారా వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవచ్చు అన్నారు. వరి నాటేటప్పుడు నారు వేర్లను సూడోమోనాస్ ద్రావణంలో ముంచి నాటుట ద్వారా మంచి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.రైతులు దుక్కిలో పొటాష్ ఎరువులు తప్పకుండా వాడాలన్నారు.రైతులు వరి నాటు వేయడానికి ముందు నవధాన్యాలను సాగు చేసి పూత దశలో కలియదున్నట్టు ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చునని తెలియజేశారు.రైతులు సూక్ష్మ పోషకాలను నేలకు విరివిగా అందించాలని,వరిలో ఎకరాకు 20 కిలోలు ముడి జింకు వేసుకోవాలని,నానో యూరియా వాడుట ద్వారా ఖర్చు తగ్గడంతో పాటు పర్యావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీ ఎన్ ఎఫ్ అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ సలాం, డివిజన్ ఇంచార్జ్ రామాంజనేయరెడ్డి, ఏఈఓ వెంకటేశ్వర్లు , రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

